


మన
# భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం




బుధవారం 16 సెప్టెంబర్ 2026 ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం పేజీలు :- 2

# సెప్టెంబర్ 19న కోదాడలో మెగా జాబ్‌మేళా

భానుపురి/సూర్యాపేట కలెక్టరేట్

గ్రామీణ ప్రాంతాల్లోని విద్యావంతులైన నిరుద్యోగ యువతకు, ప్రముఖ పారిశ్రామిక సంస్థలకు మధ్య బలమైన, నిరంతర అనుసంధానం ఏర్పడాల్సిన అవసరం ఉందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గ్రామీణ యువతలో ప్రతిభకు కొదవ లేకపోయినా, సంఘటిత రంగంలోని ఉద్యోగావకాశాలను అందుకునేందుకు సరైన వేదిక లేకపోవడమే ప్రధాన సమస్యగా మారిందన్నారు. ఈ అంతరాన్ని తొలగించేందుకు ప్రభుత్వం వ్యవస్థీకృత కార్యాచరణతో ముందుకు సాగుతోందని చెప్పారు. సెప్టెంబర్ 19న కోదాడలో నిర్వహించనున్న మెగా జాబ్‌మేళా ఏర్పాట్లపై మంగళవారం నిర్వహించిన సన్నాహక సమావేశంలో పాల్గొనే కంపెనీల ప్రతినిధులు, వందకు పైగా విద్యాసంస్థల ప్రతినిధులు, స్థానిక అధికారులను ఉద్దేశించి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. విద్యావంతులైన యువతలో నిరుద్యోగం సమాజాన్ని వేధిస్తున్న అత్యంత తీవ్రమైన సమస్యల్లో ఒకటని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల యువత పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉందన్నారు. ఇంజినీరింగ్, ఫార్మసీ, పాలిటెక్నిక్, ఐటీఐ, డిగ్రీతోపాటు వివిధ వృత్తి విద్యాకోర్సులు చదివించేందుకు తల్లిదండ్రులు తమ ఆర్థిక స్థోమతకు మించి ఖర్చు చేస్తున్నప్పటికీ, చదువు పూర్తయిన తరువాత పిల్లలకు తగిన ఉద్యోగాలు లభించక తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని తెలిపారు. ఎమ్మెల్యేగా, ఎంపీగా, మంత్రిగా, టీపీసీసీ అధ్యక్షుడిగా తన సుదీర్ఘ ప్రజాజీవితంలో ఇటువంటి తల్లిదండ్రులను అనేకమందిని కలిశానని చెప్పారు. గ్రామీణ యువత ప్రముఖ కంపెనీల వద్దకు సులభంగా చేరుకోలేకపోతే, ఆ కంపెనీలనే గ్రామీణ యువత ముంగిటకు తీసుకురావాలి. అదే కోదాడ మెగా జాబ్‌మేళా ప్రధాన ఉద్దేశం” అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు.



పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు, విద్యాసంస్థలు అందిస్తున్న అర్హతలు, యువతలో ఉన్న ప్రతిభ---ఈ మూడింటినీ ఒకే వేదికపైకి తీసుకొచ్చే ప్రయత్నమే ఈ జాబ్‌మేళా అని తెలిపారు. ఒకే ప్రాంగణంలో అనేక సంస్థల ప్రతినిధులను కలిసి తమ ప్రతిభను నిరూపించుకునే అవకాశం గ్రామీణ నిరుద్యోగులకు కల్పించనున్నట్లు చెప్పారు. అభ్యర్థుల విద్యార్హతలు, నైపుణ్యాలకు అనుగుణంగా ఒక్కొక్కరికి ఐదు సంస్థల్లో ఇంటర్వ్యూలకు హాజరయ్యే అవకాశం కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.గత ఏడాది హుజూర్‌నగర్‌లో నిర్వహించిన జాబ్‌మేళాలో 200కు పైగా కంపెనీలు పాల్గొనగా, ఈసారి కోదాడ జాబ్‌మేళాకు సుమారు 300 కంపెనీలను ఆహ్వానించినట్లు మంత్రి వెల్లడించారు. హైదరాబాద్‌తోపాటు వివిధ పారిశ్రామిక ప్రాంతాలకు చెందిన ప్రముఖ సంస్థలు, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న పరిశ్రమలను ఇందులో భాగస్వాములను చేస్తున్నట్లు వివరించారు. అపోలో గ్రూప్, జీఎంఆర్, రాంకీ, మహీంద్రా అండ్ మహీంద్రాతోపాటు సిమెంట్, తయారీ, సేవలు, ఐటీ, ఫార్మా, నిర్మాణ, వ్యాపార రంగాలకు చెందిన అనేక ప్రముఖ సంస్థలను సంప్రదిస్తున్నట్లు చెప్పారు. స్థానికంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రతి పరిశ్రమ జాబ్‌మేళాలో పాల్గొనేలా పరిశ్రమల శాఖ అధికారులు వ్యక్తిగతంగా సంప్రదించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం, పరిశ్రమల శాఖ, సింగరేణిసంస్థ సమన్వయంతో ఈ నియామక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాబ్‌మేళా ద్వారా 3,500 మందికి పైగా యువతకు ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని మంత్రి చెప్పారు. ఇంటర్వ్యూలలో ఎంపికైన అభ్యర్థులకు సాధ్యమైనంత వరకు జాబ్‌మేళా ప్రాంగణంలోనే ఆఫర్ లెటర్లు అందించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నా మన్నారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ముఖ్య అతిథిగా హాజరై ఎంపికైన అభ్యర్థులకు ఆఫర్ లెటర్లు అందజేస్తారని వెల్లడించారు. జాబ్‌మేళాపై ఇప్పటికే సుమారు లక్షన్నర మంది ఉద్యోగార్థులకు బల్క్ సందేశాలు పంపించి నట్లు అధికారులు మంత్రికి వివరించారు. అభ్యర్థులు విస్తృతంగా ప్రచారం చేస్తున్న క్యూఆర్ కోడ్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. పత్రికా ప్రకటనలు, కరపత్రాలు, పోస్టర్లు, సామాజిక మాధ్యమాల ద్వారా క్యూఆర్ కోడ్‌ను గ్రామస్థాయి వరకు చేరవేస్తున్నట్లు తెలిపారు. జాబ్‌మేళాకు పెద్ద సంఖ్యలో యువత తరలివచ్చే అవకాశం ఉన్నందున ట్రాఫిక్, పార్కింగ్‌కు సంబంధించి పకడ్బందీ ప్రణాళిక రూపొందించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రధాన వేదికకు ఇరువైపులా సుమారు 200 మీటర్ల వరకు వాహనాల రాకపోకలను నియంత్రించి, అభ్యర్థులు సులభంగా నడిచి వెళ్లేందుకు అనువైన పరిస్థితులు కల్పించాలని సూచించారు. కంపెనీల ప్రతినిధ ులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతోపాటు రవాణా, వసతి, భోజన సదుపాయాల సమన్వయ బాధ్యతలను కోదాడ, హుజూర్‌నగర్, సూర్యాపేట ఆర్డీఓలకు అప్పగించినట్లు తెలిపారు. కోదాడ మెగా జాబ్‌మేళా కేవలం ఒక్కరోజు నిర్వహించే నియామక కార్యక్రమంగా మిగిలిపోకూడదని, గ్రామీణ ప్రతిభను విద్యాసంస్థలు, సంఘటిత పారిశ్రామిక రంగంతో అనుసంధానించే శాశ్వతమైన, ఇతర ప్రాంతా ల్లోనూ అమలు చేయగల ఆదర్శ నమూనాగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. తరగతి గది నుంచి ఇంటర్వ్యూ గదికి, అక్కడి నుంచి ఉద్యోగ నియామక పత్రం వరకు యువత ప్రయాణాన్ని ఒకే వేదికపై సాకారం చేయడమే ఈ జాబ్‌మేళా లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కోదాడ ఎమ్మెల్యే ఎన్. పద్మావతిరెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్, జిల్లా ఎస్పీ కె. నరసింహతోపాటు వివిధ శాఖల అధికారులు, విద్యాసంస్థలు, కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.




## కోదాడలో జాబ్ మేళాకు పకడ్బందీగా ఏర్పాట్లు



భానుపురి /సూర్యాపేట కలెక్టరేట్

సూర్యాపేట జిల్లా కోదాడలో నిర్వహించనున్న భారీ మెగా జాబ్ మేళాకు సంబంధించి అధికారులు ఏర్పాట్లు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మెగా జాబ్ మేళా పై నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాబ్ మేళాకు వచ్చే నిరుద్యోగ యువతకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. సంబంధిత శాఖల సమన్వయంతో అనేక ప్రముఖ కంపెనీలను ఆన్‌బోర్డ్ చేస్తున్నామని, వెబ్‌సైట్ ద్వారా నమోదు ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. కోదాడతో పాటు హుజూర్‌నగర్, సూర్యాపేటలలో రవాణా సౌకర్యాల కోసం ప్రత్యేక నోడల్ అధికారులను నియమించినట్లు పేర్కొన్నారు. ప్రచారం వేగవంతం చేయాలని, ప్రతి నియోజకవర్గంలో డిసెంటిలైజ్ చేసి హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు తక్షణమే ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జాబ్ మేళాకు వచ్చే ప్రతి అభ్యర్థికి స్పష్టమైన సమాచారం అందేలా పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పాలన అధికారులు, గ్రామ పోలీసుల సహాయంతో గ్రామీణ స్థాయిలో విస్తృత ప్రచారం కల్పిస్తున్నట్లు తెలిపారు. సెలెక్టెడ్ అభ్యర్థులకు వేదికపైనే నియామక పత్రాలు అందజేయడానికి సన్నాహాలు చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ఎస్పి కె నరసింహ ఆధనపు కలెక్టర్ బి హరి సింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, జడ్పి సిఈఓ శిరీష, జిఎం ఇండస్ట్రీస్ భారతి, కోదాడ సూర్యాపేట హుజూర్నగర్ ఆర్డీవోలు సూర్యనారాయణ వేణు మాధవరావు శ్రీనివాసులు సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం

భానుపురి/సూర్యాపేట టౌన్

ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం పేదలకు వరం లాంటిదని టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో మంగళవారం 21 మంది లబ్ధిదారులకు 7లక్షల 93 వేల రూపాయల, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. ఇప్పటివరకు 259 మంది లబ్ధిదారులకు ఒక కోటి ఆరు లక్షల 74, 750 రూపాయలను సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 1000 రోజుల పాలనలో పేదలకు హాస్పటల్ ఖర్చులు నిమిత్తం 2,500 కోట్ల రూపాయలు పేదలకు సీఎంఆర్ చెక్కులను అందించారని దేశంలో ఇప్పటివరకు ఎవరు ఇవ్వలేదని ఆయన పనితనానికి గొప్ప నిదర్శనమని పేర్కొన్నారు. అర్హత ఉన్న ప్రతి పేదవారు



ఈపథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, కౌన్సిలర్లు జ్యోతి కరుణాకర్, నాయకులు బైరబోయిన శ్రీనివాస్, పాలగాని కృష్ణ, పిల్లల రమేష్ నాయుడు, దొంతి రెడ్డి సైదిరెడ్డి, ధర్మ, తదితరులు పాల్గొన్నారు.

# కార్పెంటర్ల సమస్యల పరిష్కారానికి కృషి





భానుపురి/సూర్యాపేట టౌన్

కార్పెంటర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరానికి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షుడు కూరెళ్ల శరభా చారి అన్నా రు. జిల్లా కేంద్రంలో సోమవారం జరిగిన కార్పెంటర్ల యూనియన్ ఎన్నికల్లో నియోజకవర్గ యూనియన్ అధ్యక్షుడిగా కూరెళ్ల శరభాచారి ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ప్రధాన కార్యదర్శిగానర్సింగోజు వీరాచారి, ఉపాధ్యక్షులుగా బహు రోజు శ్యాంసుందర్ చారి, సహాయ కార్యదర్శిగా లింగాల సతీష్ చారి, కోశాది. కారిగా పోతుగంటి భాస్కరాచారి ఎన్నికైన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట నియోజక వర్గంలో కార్పెంటర్లకు స్థలం ఉంది కానీ ఆఫీస్ లేదని నూతన ఆఫీస్ ఏర్పాటుకు శాయ శక్తులా పాటు పడతానని తెలిపారు. తమ ఎన్నికకు సహక రించిన కార్పెంటర్లకు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు

**-మర్యాద పూర్వకంగా సర్వోత్తమ్ రెడ్డిని కలిసిన శరభాచారి**

నూతనంగా నియామకమైన కార్పెంటర్ యూనియన్ నియోజకవర్గ అధ్యక్షుడు ఏఐసిసి సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి బొకే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పెంటర్ల సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డి హామీ ఇచ్చారు.

# బుల్లెట్ ట్రైన్ సాధనలో విద్యార్థులు ఉద్యమాలు కొనసాగించాలి

భానుపురి/సూర్యాపేట టౌన్

మన ఇంటి ముందుకు వచ్చిన బుల్లెట్ ట్రైను కుట్రపూరితంగా పక్కదారి పట్టిస్తున్న రాజకీయ నాయకుల తీరుపై విద్యార్థులు దబించాల్సిన అవసరం ఉందని ఆర్ టీసీ ట్రేడ్ యూనియన్ కోల్ నాయకులు శంకరయ్య పిలుపునిచ్చారు. 33వ రోజు మంగళ వారం నిరాహార దీక్షలో లంబాడ విద్యార్థి సేన ఆధ్వర్యంలో దీక్షలు పాల్గొన్న విద్యార్థులను అభినంది ంచారు. విద్యార్థులు భవిష్యత్తులో మెరుగైన సేవలు పొందాలంటే బుల్లెట్ ట్రైన్ ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించాలని కోరారు. దీక్షలో కూర్చున్న వారు విశ్వనాథ్ రాథోడ్ శ్రవణ్ కుమార్, సిద్దు, సాయి చరణ్, మధు, విశాల్, లింగ నాయక్ రమేష్ బాలాజీ లు పాల్గొనగా, సంఘీభావంగా మాజీ మార్కెట్ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా రమణాచారి, ధర్మార్జున్, డేవిడ్ కుమార్, శివకుమార్, అనంతుల మధు, జర్నలిస్టు భూపతి రాములు,వనిత, మల్లికార్జున్, సుందరయ్య, బాలస్వామి, సట్టునాగయ్య, వాసుదేవరావు, సలీం శోభన్ రెడ్డి తదితరులు సంఘీభావం తెలిపారు.



# గణేష్ నిమజ్జన పాయింట్‌ను పరిశీలించిన సూర్యాపేట టౌన్ సీఐ



భానుపురి/ సూర్యాపేట టౌన్

గణేశ్ నవరాత్రి ఉత్సవాల లో భాగంగా సూర్యాపేట పట్టణంలోని సద్దల చెరువు గణేష్ నిమజ్జన పాయింట్‌ను సూర్యాపేట టౌన్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) ఈరోజు క్షేత్రస్థాయిలో సందర్శించి, భద్రతా ఏర్పాట్లను పరిశీలి ంచారు. నిమజ్జనం రోజున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సిన ముందస్తు ప్రణాళిక లో భాగంగా సందర్శించారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా నిమజ్జన ప్రాంతంలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట టౌన్ ఎస్ఐ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉప్పు శ్రీనివాస్‌ను పరామర్శించిన బీజేపీ జిల్లా అధ్యక్షురాలు

-త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని చల్ల శ్రీలతరెడ్డి ఆకాంక్ష

భానుపురి /సూర్యాపేట టౌన్

ఇటీవల ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకున్న బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ ఉప్పు శ్రీనివాస్‌ను బీజేపీ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి పరామర్శించారు. మంగళవారం శ్రీనివాస్ స్వగృ హానికి వెళ్లిన ఆమె ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ధైర్యంగా ఉండాలని సూచించారు.అనారోగ్య సమయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అండగా ఉంటారని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, జిల్లా పదాధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రక్షణ సేన జిల్లా మహిళా అధ్యక్షురాలుగా మామిళ్ళపల్లి ఉమారాణి నియామకం

భానుపురి /సూర్యాపేట టౌన్



తెలంగాణ రక్షణ సేన సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలుగా మామిళ్ళపల్లి ఉమారాణి నియా మకమయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితమ్మ నియమిం చినట్లు ఆమె తెలిపారు. సూర్యాపేటకు చెందిన మామిళ్ళపల్లి ఉమారాణి గత కొన్ని సంవత్సరాలుగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటు న్నారు. గతంలో జాగృతి లో పలు సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాపై నమ్మకంతో నియమించిన కల్వకుంట్ల కవితమ్మకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రక్షణ సేన తరుపున మహిళలపై జరుగుతున్న దాడులు, అన్యాయాలపై పోరాటం నిర్వహిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నియామకం పట్ల శుభాకాంక్షలు తెలిపారు.

# గురుకుల ప్రాంగణంలో కొలువుదీరిన గణనాథుడు

భానుపురి /ఆత్మకూర్ (ఎస్)

మండల పరిధిలోని మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల లో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. పాఠశాల ప్రాంగ ణంలో గణనాథుడి విగ్రహాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులు ప్రతిరోజూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. విద్యార్థులు భక్తితో గణపతిని పూజిస్తూ, నవరాత్రి ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. విద్యతోపాటు విద్యార్థుల్లో దైవభక్తి, ఆధ్యాత్మిక విలువలు, సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందించేలా పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది సహకరించడం అభినందనీయమని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొన్నారు. పాఠశాలలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పించి, విద్యార్థులను సంప్రదాయ వేడుకల్లో భాగస్వాములను చేస్తున్న ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బందికి తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు పాఠ్యాం శాలబోధనతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణ, దైవభక్తి, సంస్కృతి పట్ల అవగాహన కల్పించడం వారి సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని వారు అభిప్రాయపడ్డారు. నవరాత్రి ఉత్సవాలను విద్యార్థులు ఆనందోత్సాహాలతో నిర్వహించుకుం టుండటంతో పాఠశాల ప్రాంగణం భక్తి వాతావరణంతో కళకళలాడుతోంది.



# వినాయకుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి






భానుపురి/సూర్యాపేట టౌన్

వినాయకుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖసం తోషాలతో ఉండాలని బిజెపి పార్టీ సూర్యాపేట పట్టణ అధ్యక్షులు బూర మల్సూర్ గౌడ్ తెలిపారు. వినాయక చవితి సందర్భంగా సోమవారం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణపతి స్వామి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రశాంత వాతావ రణంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు జరుపుకో వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బూర శకుంతల మల్సూర్ గౌడ్, తుక్కని మన్మద్ రెడ్డి, రవి వర్మ, దాసరి వెంకన్న యాదవ్, సుక్కు నాయక్,తన్నీరు వాసుదేవ్,బాలాజీ నాయక్, తంగేళ్ల శ్రీనివాస్ రెడ్డి, రవి నాయక్, రాంచ ందర్ యాదవ్ నాయకులు కార్య కర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయకుని పూజలు

భానుపురి /వనపర్తి



వినాయక చవితి సందర్భంగా వనపర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమే శ్వరి మాత కళ్యాణ మండపం నందు వ నపర్తి పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయకుని పూజ 9 రోజులపాటు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సంద ర్భంగా మొదటి రోజు వినాయకుడు పూజలు ప్రారం భించి ఉండ్రాళ్ళ పాయసం పులిహోర పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.శ్రీ వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షుడు ఉమ్మడి రాష్ట్రం రాష్ట్ర యువజన సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ పూరి సురేష్ శెట్టి ని యువజన సంఘం ఆర్యవైశ్య సంఘం మహిళా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ గౌరవాధ్యక్షుడు నాగు బండి యాదగిరి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము యువజన సంఘం అధ్యక్షుడు బచ్చు వెంకటేష్ మహిళా అధ్యక్షురాలు పిన్నం వసంత సేవాసమితి పట్టణ అధ్యక్షుడు మానం గోవింద గుప్తా ఆర్యవైశ్య పెద్దలు పాల్గొన్నారు.

# కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా ఆర్డీఆర్ జయంతి వేడుకలు



-ఆర్డీఆర్ పేరుతో టీ షర్ట్ లు వేయించి అభిమానాన్ని చాటుకున్న కక్కిరేణి



భానుపురి /సూర్యాపేట

తన రాజకీయ గురువు, మాజీ మంత్రి, తెలంగాణ టైగర్ దివంగత రాంరెడ్డి దామోదర్ రెడ్డి 74వ జయంతి వేడుకలు స్థానిక కొత్త బస్టాండ్ ఫ్లైఓవర్ కింద టీ షర్ట్ ల పై జోహార్ దామన్న అని ముద్ర వేయించి వినూత్నంగా జిల్లా కాంగ్రెస్ కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్ నిర్వహించారు. అనంతరం సూర్యాపేట లయన్స్ క్లబ్ సహకారంతో అల్పాహార వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుచు తన తండ్రి దామన్న ఈ ప్రాంతానికి చేసిన సేవలను గుర్తు చేస్తూ, దామన్న ఆశయ సాధనకు కృషి చేస్తానని తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్ష్మాదిలు పాల్గొని అల్పాహార వితరణ చేశారు. కార్యక్రమం లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి సంకరమద్ది శ్రావ్య రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, వాసవి సేవా సమితి అధ్యక్షులు తోట శ్యామ్ ప్రసాద్,దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, చేనేత పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ యలగందుల సాయి నేత, మున్సిపల్ కౌన్సిలర్ లు కొండపల్లి దిలీప్ రెడ్డి, గుణగంటి హేమాసతీష్,త్రివేణి హరి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇస్రర్ అహ్మద్, పగిళ్ల మల్లారెడ్డి, షాదం దామోదర్ రెడ్డి మన్సూర్ భాయ్,బద్దం రాజిరెడ్డి బద్దం మధుకర్ రెడ్డి, కక్కిరేణి ప్రసాద్, పిన్నెల్లి వెంకటేష్, నీడ్స్ సాజీద్, గడ్డం వెంకన్న, నాగెల్లి అరుణ్, లయన్స్ ఆసుపత్రి డైరెక్టర్ రాచకొండ శ్రీనివాస్, కొండ సంతోష్, కొండపల్లి లక్ష్మారెడ్డి, యాద కిరణ్, మిర్యాల సుధాకర్, మిర్యాల వెంకటేశ్వర్లు, సత్యం, రమేష్, కృష్ణ రెడ్డి, నాగునాయక్, రమణ, సతీష్, హరిప్రసాద్, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు

# వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో బంక మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

భానుపురి /సూర్యాపేట టౌన్



వినాయక చవితి పురస్కరించుకొని వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు లకుమారపు పద్మ ఆధ్వర్యంలో సోమవారం పోస్ట్ ఆఫీస్ వద్ద బంక మట్టి వినాయక విగ్రహా లతో పాటు, పూలు, పండ్లు ,వినాయకుని వ్రత కథ పుస్తక ములను ఉచితంగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినా యకుని పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.